# బాటసారీ

# నీ దారి పేరు సెలయేరు . . .



– భగవంతం

**కవిత:** బాటసారీ నీ దారి పేరు సెలయేరు . . .

**రచన:** భగవంతం

తొలి ప్రచురణ: కినిగె పత్రిక http://patrika.kinige.com

కాలం: డిసెంబరు 2013

శాశ్వత లింకు : http://patrika.kinige.com/?p=574

©Author.

**What can you do with this document?**

Read it!

Store this PDF on your device.

Share the link with your friends

Share this PDF with your friends via personal communication (e.g. email)

Take printouts for personal use

**What is not allowed by Owner of this document?**

Editing the document. No page to be removed or added.

Distributing to public (instead kindly share the link to Kinige given above)

## బాటసారీ

## నీ దారి పేరు సెలయేరు . . .

ఈ రాత్రిని

చంద్రునిలోకి ఒంపు . . .

నీ కలని

దారుల వెనుక వెళ్ళిపోయిన

తోటల నీడల్తో నింపు . . .

నిద్ర లేవగానే

నిన్నటి నీ రాత్రి అర్థమేమిటని

ఎవరైనా అడిగితే

అంతర్థానం అని చెప్పు . . .

★

ఈ ఉదయాన్ని

సూర్యుని మొదటి కిరణం ముందు

ఊరేగించు . . .

నీ దినచర్యను

పక్షి ఎగిరిపోయాక ఊగుతోన్న

ఆకు నుండి ప్రారంభించు . . .

దార్లో ఎవరైనా

నీ స్వస్థలం ఏమిటని అడిగితే

స్థలకాలం అని చెప్పు . . .

★

ఈ మధ్యాహ్నాన్ని
రేడియో పాత పాట చివర
కునుకు తీయించు . . .
మిగిలిన ప్రయాణాన్ని
కాకి మేల్కొలుపు నుండి కదిలించు . . .
కొత్త ఊరి పొలిమేరల్లో ఎదురైన ఎవరైనా
ఎక్కడి నుండి వస్తున్నావని అడిగితే
పాట చివర మొదలైన బాట దగ్గరి నుండి
అని చెప్పు . . .

★

ఈ సాయంత్రాన్ని
నీ నీడలోకి అనువదించు . . .
నీ నీడని
కవిత్వంలోకి ఆహ్వానించు . . .
ఈ కవితకు శీర్షికేమిటని
తోటి బాటసారులెవరైనా అడిగితే
'జీవితేచ్ఛ' అని
రాత్రిలోకి చూస్తూ జవాబు చెప్పు . . .

*(మిత్రుడు బాదర్ల అజయ్ ప్రసాద్‌కి)*

- భగవంతం